SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

ఫోన్ నెం : 99483 13985/ 89789 80131



సంపుటి: 19 | సంచిక: 04 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 2 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |





విజయదశమి సందర్భంగా పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు , ఏజెంట్లకు శుభాకాంక్షలు. గురువారం మా కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం. - ఎడిటర్

# గెలుపే లక్ష్యం



## స్థానిక ఎన్నికలు, జూబ్లీహిల్స్‌బైపోల్‌పై కాంగ్రెస్‌నజర్

సీఎంతో పీసీసీ చీఫ్, మంత్రి పొన్నం భేటీ ■ అభ్యర్థుల ఎంపిక, బీసీ రిజర్వేషన్లపై చర్చ

## గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సీఎం ఆదేశం

స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ బైపోల్లో గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తున్నది. రెండు ఎన్నికల్లో అభ్యర్థుల ఖరారుపై దృష్టి సారించింది. సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, బీసీ రిజర్వేషన్ల అంశంలో కోర్టు కేసు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు కేసు, తాజా పరిస్థితులపై అనుసరించాల్సిన వ్యూహాలపై సీఎం దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

**హైదరాబాద్, అక్టోబర్ 1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది.

మిగతా 2 లో



# నేషన్ ఫస్ట్

## ఆర్ఎస్ఎస్ నినాదం

## దేశ సేవలో ఎప్పుడూ ముందే

ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..ఒక నిర్మాణాత్మక శక్తి

శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవహారం

## మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం



వివరాలు 2వ పేజీలో

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి.

# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

తిరుమల : శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు

మిగతా 5 లో







# ఖర్గేకు అస్వస్థత

ఆస్పత్రిలో చేరిక.. నిలకడగా ఆరోగ్యం

.. వివరాలు 2లో



# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం

.. వివరాలు 2లో

# పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు



- తుగ్లక్ పాలన పోయింది.. ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది
- 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం
- ప్రజా వేదిక సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం

## ప్రతీనెలా పెన్షన్ పండుగ

**గజపతినగరం:** ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల పంపిణీతో గ్రామాలన్నీ కళకళలాడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పండుగను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం, దత్తి గ్రామంలో సీఎం పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్లు అందించారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు పండుగ చేసుకోవాలన్నా ఇబ్బందిగా ఉండేదని ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలకు

మిగతా 5 లో



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

3 శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

2

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

ఎపిలో నాలుగు, తెలంగాణకు నాలుగు మంజూరు

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

2

తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి



02-10-25 Samayam_Layout 1 10/2/2025 3:46 AM Page 2





# మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

## ఆస్పత్రిలో చేరిక..నిలకడగా ఆరోగ్యం

**బెంగళూరు, అక్టోబర్ 1:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధవారం చేరారు. ఆయన గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సీడబ్ల్యూసీలో పాల్గొన్నారు. మంగళవారం బెంగళూరులో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు, ఉత్తర కర్ణాటకలో భారీ వరదలు, పంట నష్టం బాధితులను ఆదుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర సాయానికి లేఖ రాస్తానని కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఖర్గేను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరామర్శించారు. గురువారం నాడు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

## 3శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 1 :** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (అం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.


# తెలంగాణకు నాలుగు విద్యాలయాలు

## కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 1:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా - జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా - నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో.. నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం-శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవహారం

## మరోమారు కాలేజీల బంద్‌కు యాజమాన్యాల యత్నం



**హైదరాబాద్, అక్టోబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవొద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల



జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

### దసరా తర్వాత బీసీ సభ

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో ఎన్నికల్లో పైచేయి సాధించేందుకు హస్తం పార్టీ ప్రణాళికలు రచిస్తున్నది. ఇందులో భాగంగా దసరా తర్వాత బీసీ గర్జన సభ నిర్వహణకు ప్లాన్ చేస్తోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన దృష్టా త్వరలోనే బీసీ సంఘాల నేతలతో పీసీసీ చీఫ్ సమావేశం కాబోతున్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ కమిట్‌మెంట్‌ను వారికి వివరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే ఈ నెల 8న రిజర్వేషన్లపై హైకోర్టు నిర్ణయం నేపథ్యంలో ప్రభుత్వానికి బీసీ సంఘాల మద్దతు కూడగట్టుకునేలా బీసీ సంఘాలను మోటివేట్ చేయబోతున్నట్లు సమాచారం.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

## సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం

## తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట

## ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా

## నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్

**హైదరాబాద్, అక్టోబర్ 1:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించుకుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ



రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు.

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

## ఎక్స్ వేదికగా కేటీఆర్ వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 1:** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.



# నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

## ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ


**హైదరాబాద్, అక్టోబర్ 1:** తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో హింస

## పోలీస్ కాల్పుల్లో పదిమంది దుర్మరణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1: పాక్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతోన్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. పాక్ బలగాలు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మరో ఇద్దరు చనిపోయారు. దీంతో పదిమంది మృత్యువాతపడ్డారు. దీంతో ప్రభుత్వంపై ఆందోళనకారులు విరుచుకు పడ్డారు. పాక్ తీరును ఎండగట్టారు. బాఘ్, ముజఫరాబాద్, మిర్‌పుర్ ప్రాంతాల్లో ఈ మరణాలు చోటుచేసుకున్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అవామీ యాక్షన్ కమిటీ నేతృత్వంలో కొన్నిరోజులుగా పీవోకేలో నిరసనలు జరుగుతున్నాయి. పాక్ ప్రభుత్వం దశాబ్దాలుగా తమను రాజకీయంగా, ఆర్థికంగా అణగ దొక్కుతోందని నిరసనకారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. 70 ఏళ్లకుపైగా పీవోకేలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా కల్పించలేదని వాపోయారు. పీవోకేలో మౌలిక సంస్కరణలు తీసుకురావాలని.. తమ 38 డిమాండ్లను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ షటర్-డౌన్.. వీల్-జామ్ పేరుతో అవామీ యాక్షన్ కమిటీ ఈ ఆందోళనలకు పిలుపునిచ్చింది.? ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తీవ్రమవుతుండడంతో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బలగాలను మోహరించింది. ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. ఈ నిరసనలతో మార్కెట్లు, దుకాణాలు, రవాణా సేవలు నిలిచిపోయాయి. ఈ ఉదయం ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. తమను అడ్డుకునేందుకు బ్రిడ్జిలపై ఉంచిన షిప్పింగ్ కంటైనర్లను నదిలోకి నెట్టేశారు. ఈ క్రమంలోనే కాల్పులు జరిగాయి. ప్రస్తుత నిరసనలు ప్లాన్ ఏ అని, ఇంకా తమ వద్ద వేరే ప్లాన్లు ఉన్నాయని వారు పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





# బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమించాలి

- వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
- స్థానిక ఎన్నికలపై గందరగోళం తొలగించాలి: కవిత



హైదరాబాద్, అక్టోబర్ 1: బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయ-ంమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు. బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం

# అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్

- కేసీఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి
- జాతీయ నేరగణాంక నివేదిక చెంపపెట్టు
- ఎక్స్ వేదికగా హరీష్ రావు వెల్లడి

**హైదారబాద్, అక్టోబర్ 1:** కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో



విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# 2028లో అధికారంలోకి వస్తాం

- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం
- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్




**కరీంనగర్, అక్టోబర్ 1:** కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

## చితాభస్మం కలిపేందుకు వెళుతున్న వారు దుర్మరణం

**లక్నో,అక్టోబర్ 1 :** పండుగ వేళ విషాదకర ఘటన చోటు చేసుకున్నది. ఉత్తరప్రదేశ్ ముజఫర్‌నగర్‌లో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. మృతులను హర్యానాకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడగా హాస్పిటల్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం మే-



రకు.. ముజఫర్‌నగర్‌లోని టిటావి ప్రాంతంలోని పానిపట్-ఖాతిమా రహదారిపై ఉన్న ధాబా వద్ద ఆగి ఉన్న ట్రక్కును కారు ఢీకొట్టింది. దాంతో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఈ ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబం కర్నాల్ నుంచి హరిద్వార్‌కు వెళుతోంది. చితాభస్మ నిమజ్జనం కోసం హరిద్వార్‌కు వెళుతున్న హర్యానా కర్నాల్ జిల్లాలోని ఫరీద్‌పూర్‌కు చెందిన ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ముజఫర్‌నగర్‌లోని పానిపట్-ఖాతిమా హైవేలోని బాగ్రా బైపాస్‌లోని ధాబా వద్ద ఆపి ఉంచిన ట్రక్కును కారు వెనుకకు ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబ పెద్ద ఇటీవల మరణించడంతో.. అతని కొడుకుతో పాటు ఇతర కుటుంబీకులు చితాభస్మాన్ని హరిద్వార్‌లోని గంగానదిలో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కారు ప్రమాదానికి గురైంది. గాయాలతో ఓ వ్యక్తి ప్రమాదం నుంచి బయటపడగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలివ్వరా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఆర్ఎస్పీ

**హైదారబాద్, అక్టోబర్ 1:** కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కన్నెర్ర జేశారు. పలు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. గత ఐదు నెలల నుండి సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తులకు జీతాలు రాలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాలేదని ధ్వజమెత్తారు. ఈ దసరాకు వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలె వాళ్లకు? అని సర్కార్‌ను ఆర్ఎస్పీ నిలదీశారు. కేవలం మీరు, మీ దగ్గరున్న బడా కాంట్రాక్టర్లు మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకొని ఆనందంగా ఉంటే చాలా సీఎం రేవంత్ రెడ్డి గారు? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

## సంతాపం తెలిపిన కేటీఆర్



**హైదారబాద్, అక్టోబర్ 1 :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

# సిఎస్‌తో డిజిపి మర్యాదపూర్వక భేటీ



**హైదరాబాద్, అక్టోబర్ 1:** నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

# 3న అలయ్ బలయ్ కార్యక్రమం

## ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం



**హైదరాబాద్, అక్టోబర్ 1:** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

## సంపాదకీయం



# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం!

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణునిపై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మీ దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

# నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం

- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఒక నిర్మాణాత్మక శక్తి
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి




**న్యూఢిల్లీ, అక్టోబర్ 1 :** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమోగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చోరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# ఆహారం కోసం వెళితే లైంగిక దాడులు

### గాజాలో దయనీయ పరిస్థితులు



**గాజా, అక్టోబర్ 1:** ఇజ్రాయెల్-హమాస్మధ్య నలిగిపోతున్న గాజా ప్రజలు అత్యంత దయనీయపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతాసహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. యుద్ధ పరిస్థితుల్లో ఆహారం కోసం నానా అగచాట్లుపడాల్సి వస్తోంది. ఇదే అదనుగా కొందరు మహిళలను లొంగదీసుకుంటున్నారని తెలుస్తోంది. ఉపాధి పేరుతో తీసుకుని వెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలా ఆరుగురు మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట వారు తమను లొంగదీసుకున్నారని చెప్పారు. కొంతమంది పెళ్లిపేరిట మాయమాటలు చెప్పారన్నారు.కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్బలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు. సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్లు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.



# గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

### తాజాగా 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

**గాజా, అక్టోబర్ 1:** గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్ చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. ఈ స్కూల్లోనే వందలాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

# ఆర్బీఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

### గతానికి భిన్నంగా యధాతథంగా రెపోరేటు
### జీఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
### ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా వెల్లడి

**ముంబయి, అక్టోబర్ 1:** ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవనరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.



02-10-25 Samayam_Layout 1 10/2/2025 3:46 AM Page 5



# ప్రతీ నెలా పెన్షన్ పండుగ





**మొదటి పేజీ తరువాయి**

ప్రతి నెలా పండుగ వస్తోందని సీఎం అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేశామని అన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 63,50,765 మందికి రూ.2,745 కోట్లు పింఛన్లు కింద పంపిణీ చేస్తున్నాం. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నాం. ఈ నెలలో కొత్తగా 10,578 మందికి రూ.4.23 కోట్లు వితంతు పింఛన్లు ఇస్తున్నాం. 2 నెలలు పెన్షన్ తీసుకోని 1,34,023 మందికి రూ.108 కోట్లు, 3 నెలలుగా పింఛన్లు తీసుకోని 11,545 మందికి రూ.14 కోట్లు విడుదల చేశాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**పేదలకు న్యాయం చేయడమే ధ్యేయం**

గత ప్రభుత్వంలో ఒకటి రెండు నెలలు పింఛను తీసుకోకపోతే రద్దు చేసేవాళ్లని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేయాలనే ఏకైక ధ్యేయంతో రెండు నెలలు పింఛను తీసుకోకపోయినా మూడో నెల ఇస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 'లబ్ధిదారులు ఎక్కడుంటే అక్కడికి వెళ్లి పింఛను అందిస్తున్నాం. ఒక్క విజయనగరం జిల్లాలోనే ప్రతీ నెలా 2,75,682 మందికి రూ.117 కోట్లు పింఛన్లు రూపంలో ఇస్తున్నాం. గజపతినగరం నియోజకవర్గంలో 39,641 మందికి రూ.17 కోట్లు అందిస్తున్నాం. దత్తి గ్రామంలో 706 మందికి నెలకు రూ.29 లక్షలు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నాం. ఎన్టీఆర్ 1985లో రూ.30తో పింఛను పథకాన్ని ప్రారంభించారు. నేను 1995లో ముఖ్యమంత్రి అయినప్పుడు దాన్ని రూ.75 చేశాను. 2014లో రూ.1000, తర్వాత రూ.2000 వేలకు పెంచాను అని ముఖ్యమంత్రి అన్నారు.

**దేశంలో అధిక పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీనే**

మనదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడంలేదని ముఖ్యమంత్రి అన్నారు. పింఛన్ల పంపిణీ బాధ్యతగా చేపట్టాం. మానవత్వంతో ఆలోచిస్తున్నాం. రూ.4,000 నుంచి రూ.15,000 వరకు వివిధ రకాల పెన్షన్లు ఇస్తున్నాం. పింఛన్ల పంపిణీలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి నెలా ఒక జిల్లాకు వచ్చి స్వయంగా పంపిణీ చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రం కూడా పెన్షన్ల కోసం ఏడాదికి ఖర్చు చేస్తుంది కేవలం రూ.5,160 కోట్లు మాత్రమే. తెలంగాణలో ఏడాదికి రూ.8,179 కోట్లు ఇస్తుంటే మన రాష్ట్రంలో ఏడాదికి రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నాం. నెలనెలా పెన్షన్ తీసుకుంటున్న వారిలో 59 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇప్పటి వరకు పింఛన్ల కోసం 16 నెలల్లో ఖర్చు చేసిన రూ.48,019 కోట్లలో రూ.28,331 కోట్లు మహిళలకు ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది అని ముఖ్యమంత్రి అన్నారు.

**మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశాం**

సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు చేస్తున్నాం. ఇందుకోసం రూ.10,090 కోట్లను 63.77 లక్షల మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో నగదు జమ చేశాం. ఆడబిడ్డలకు వంటింటి కష్టాలు తీర్చాలని దీపం పథకాన్ని అమలు చేస్తున్నాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పథకం వల్ల ఏడాదిలో కోటికి పైగా కుటుంబాలు ప్రయోజనం పొందాయి. 2.66 కోట్ల సిలిండర్లు సబ్సిడీపై అందించాం. దీనికి రూ.1,718 కోట్లు ఖర్చు పెట్టాం. స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్ట్ 15న ప్రారంభిస్తే 45 రోజుల్లోనే దగ్గర దగ్గరగా మహిళలు10 కోట్ల ప్రయాణాలు చేయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పండుగ సీజన్ లో అన్ని దేవాలయాల్లో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. పథకం అమల్లో భాగంగా నెలకు రూ.247 కోట్లు, ఏడాదికి రూ.2,963 కోట్లు స్త్రీ శక్తి కోసం ఖర్చు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఈనెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం**

డ్రైవర్ల కష్టాలు నాకు తెలుసు కాబట్టే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు పథకం తెస్తున్నామని సీఎం అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు ఆదాయం తగ్గకుండా ఉండేందుకు ఈ నెల 4న ఆటో డ్రైవర్ సేవలో పథకానికి శ్రీకారం చుడుతున్నాం. ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15,000 ఆర్థిక సాయం ఇస్తాం. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించాం. ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.435 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20,000 ఇస్తున్నాం. సూపర్ సిక్స్ లో మొదటి హామీ మెగా డీఎస్సీ. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టే అధికారంలోకి రాగానే మొదటి సంతకం పెట్టి ఏడాదికే టీచరు పోస్టులు ఇచ్చాం. 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి యువతకు నేను అండగా ఉంటాను. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 ఉద్యోగాలు భర్తీ చేశాం. వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోంది. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు దక్కేలా చేశాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**2029 నాటికి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఇల్లు**

2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో 6 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. 'రాష్ట్రంలో అందరి ఆకలి తీర్చేలా 204 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయి. యూనివర్సల్ హెల్త్ పాలసీ త్వరలో తీసుకువస్తున్నాం. అందరికీ రూ.2.5 లక్షలు మేర ఆరోగ్య బీమా అందిస్తాం. దీంతో రాష్ట్రంలోని 1.63 కుటుంబాలకు ఆరోగ్య భద్రత లభిస్తుంది. పేదలకు రూ.25 లక్షల వరకూ ఉచితంగానే వైద్యం అందిస్తాం. జీఎస్టీ సంస్కరణల వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు ఉపయోగపడేలా ధరలు తగ్గి కొనుగోలు శక్తి పెరిగింది. జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం దాదాపు రూ.8 వేల కోట్లు తగ్గుతుంది. అయినప్పటికీ జీఎస్టీ 2.0ను స్వాగతిస్తూ శాసన సభలో తీర్మానం చేశాం. కారణం...పేద, మధ్యతరగతి ప్రజలకు రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం కలుగుతుంది అనేది మా ఆలోచన. కొత్త శ్లాబుల వల్ల ప్రతి కుటుంబానికి...ప్రతినెలా రూ.1000 నుంచి రూ.1500 వరకు ఆదా అవుతుంది అని సీఎం తెలిపారు.

**భవిష్యత్ లోనూ కరెంటు చార్జీలు పెంచబోం**

ఎన్డీఏ ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని, వీలైతే తగ్గించే చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి తెలిపారు. 'సమర్ధ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. గత ప్రభుత్వంలో 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేశారు. దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. నవంబర్ నుంచి యూనిట్ కు 13 పైసలు తగ్గుతాయి. పిఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నాం. బీసీలకు గరిష్ఠంగా రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధి బాధ్యత నాది**

ఉత్తరాంధ్రను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదని ముఖ్యమంత్రి అన్నారు. 'ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసమే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. గత పాలకుల వల్ల భోగాపురం ఎయిర్ పోర్టు ఆలస్యమైంది. 2026 ఆగస్టు నాటికి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తాం. విజయనగరం పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లా. వంశధార, నాగావళి, తోటపల్లి, తారకరామ తీర్థసాగర్ సహా అనేక ప్రాజెక్టులు మేమే ప్రారంభించాం. రాబోయే రెండేళ్లలో ఉత్తరాంధ్రలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని పూర్తిచేసి గోదావరి నుంచి వంశధారకు అనుసంధానం చేయడం వల్ల నీటి ఎద్దడి తీరుతుంది. రూ.25 కోట్ల వ్యయంతో సార్వగడ్డ మినీ రిజర్వాయర్ రెండేళ్లలోగా పూర్తిచేసి నీరు అందిస్తాం. మత్స్యకారులకు జెట్టీ కట్టిస్తాం. శాసనాపల్లికి హై లెవల్ బ్రిడ్జ్ మంజూరు చేస్తాం. మర్రివలస నుంచి గజపతినగరం వరకూ నూతన రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. అటు విశాఖ నగరానికి టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. సెంట్రల్ యూనివర్సిటీకి సమీపంలోనే ట్రైబల్ యూనివర్సిటీ కూడా నిర్మాణమవుతోంది. రూ.1.47 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. విశాఖ, రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవేతో దేశమంతటా రవాణాకు కనెక్టివిటీ మెరుగవుతుంది అని ముఖ్యమంత్రి తెలిపారు.

**సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం**

గతంలో పాలకులు వస్తున్నారంటే పరదాలు కట్టేవారని, సభకు వచ్చినవాళ్లు వెళ్లకుండా గోతులు తవ్వేవారని ముఖ్యమంత్రి అన్నారు. 'గత ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఉండే పరిస్థితులు లేవు. 2024లో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చింది. కొన్ని పార్టీలకు మంచి పనులు చేయడం రాదు. ఇతరులు చేస్తే తట్టుకోలేరు. అడుగడుగునా అడ్డుకునే కుట్రలు చేస్తారు. తప్పుడు వార్తలు ప్రచురిస్తారు. సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తారు. అలాంటి వారి ఆటలు సాగవు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే అదే వారికి చివరిరోజవుతుంది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

**శ్రీవారి ఆశీస్సులతో ముందుకు**

నాపై 24 క్లైమోర్ మైన్స్ పేల్చితే... సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామే ప్రాణభిక్ష పెట్టాడు. ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో నడిచే అన్ని దేవాలయాల్లోనూ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రాణదానం ట్రస్ట్ కింద రూ.688 కోట్ల నిధులను సమీకరించి తిరుపతిలో ఉండే ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందిస్తాం. రాష్ట్రంలో 17 లక్షల శ్రీవారి సేవకులు ఉన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయంటే అందులో సేవకుల కృషి కూడా ఉంది. విదేశాల్లో ఉంటున్న మన తెలుగు డాక్టర్లు ఓ వారం రోజులు తిరుపతిలో పేదలకు వైద్యం చేసి శ్రీవారి దర్శనం చేసుకోమని నేను పిలుపునిచ్చాను. దేశవ్యాప్తంగా 5 వేల శ్రీవారి ఆలయాలను నిర్మిస్తున్నాం. అలాగే మసీదులు, చర్చిలు కట్టుకోవడానికి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్ప



**మొదటి పేజీ తరువాయి**

రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి.అనాదికాలం నుండి రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఈ కేసులన్నీ ఒక్క రోజులో పోయేవే

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయి, బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అధికార కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తనపై పెట్టినవి అక్రమ కేసులని, వీటిని చూసి భయపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. జైల్లో తనను ఒక ఉగ్రవాదిలా చూశారని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది జగనన్న ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం మిథున్ రెడ్డి ఓ ఛానెల్‌తో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని వేధించడం, మాపై కేసులు పెట్టడం మామూలే. కేవలం మమ్మల్ని మానసికంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ కేసులు పెట్టారు. ఇలాంటి వాటికి భయపడతామని అనుకుంటే అది వారి భ్రమే అవుతుంది. ఇవన్నీ ఒక్కరోజులోనే వీగిపోయే కేసులు" అని ఆయన కొట్టిపారేశారు. రెండున్నర నెలల పాటు జైలు జీవితం గడపాల్సి వచ్చిందని, అక్కడ తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని మిథున్ రెడ్డి తెలిపారు. అయితే, తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు, తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలిచారని పేర్కొన్నారు. "మా అధినేత జగన్ మా వెంటే ఉన్నారు. మా కుటుంబానికి ఎవరికీ ఇవ్వని గుర్తింపు ఇచ్చారు. ఆయన కోసం, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తీసుకురావడం కోసం ఎన్ని కేసులైనా ఎదుర్కొంటాం, ఎన్ని ఇబ్బందులైనా భరిస్తాం" అని ఆయన అన్నారు. కోర్టు ఆంక్షల కారణంగా కేసు గురించి ఎక్కువగా మాట్లాడలేనని, ఎన్ని కష్టాలు పెట్టినా అధైర్యపడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

# 3న కేబినేట్ భేటీ

## మోడీ పర్యటన, అమరావతిపై చర్చ

**అమరావతి :** ఏపీ కేబినెట్‌అక్టోబర్ 3వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించ నున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే సోషల్ మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

# కరూర్ ఘటనతో విజయ్ తీవ్ర మనస్థాపం

## రాష్ట్ర పర్యటనలు రద్దు చేసుకున్నట్లు వెల్లడి

**చెన్నై:** తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత, స్టార్ యాక్టర్ విజయ్ నిర్వహించిన ర్యాలీ విషాదకరంగా ముగిసింది. కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది ఆ రాష్ట్రంలో రాజకీయంగా విమర్శలు ప్రతివిమర్శలకు కారణమైంది. అధికార డీఎంకే పార్టీ మాట్లాడుతూ.. విజయ్ పోలీసుల నిబంధనలు, నియమాలను ఉల్లంఘించినట్లు ఆరోపించింది. ఈ వ్యవహారంలో డీఎంకే కుట్ర ఉందని విజయ్ పార్టీ ఆరోపించింది. స్వతంత్ర సంస్థ లేదా సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.ఈ విషాదకర ఘటన తర్వాత విజయ్ తన రాష్ట్ర వ్యాప్త పర్యటన రద్దు చేసుకున్నారు. తొక్కిసలాట తర్వాత విజయ్ ర్యాలీలపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ర్యాలీని కొన్ని రోజుల వరకు రద్దు చేయాలని టీవీకే భావించినట్లు తెలుస్తోంది. రెండు వారాల పాటు తన పర్యటన రద్దు చేసుకున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది.

# అక్టోబర్‌లో చంద్రబాబు విదేశీ పర్యటన

### విదేశీ పర్యటన షెడ్యూల్ ఖరారు

### పెట్టుబడులు ఆకర్శణెళి లక్ష్యంగా పర్యటన

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనకు ముహూర్తం ఖరారు అయింది. అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు దుబాయ్, అబుదాబి, యూఏఈలలో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా పార్టనర్ షిప్ సమ్మిట్ -2025 జరగనుంది. ఈ సమ్మిట్‌కు విదేశీ పెట్టుబడుదారులను ఆహ్వానించేందుకు ఆయా దేశాల్లో సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. రియల్ ఎస్టేట్స్, భవన నిర్మాణం, లాజిస్టిక్స్ తదితర రంగాల్లో పెట్టుబడులను సీఎం చంద్రబాబు ఆహ్వానించనున్నారు. అలాగే రవాణా, ఫైనాన్స్ సర్వీసెస్, ఇన్నోవేషన్స్ రంగాల్లో సైతం పెట్టుబడుదారులకు ఆయన స్వాగతం పలకనున్నారు. ఈ విదేశీ పర్యటనకు సీఎం చంద్రబాబు వెంట మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డిలతోపాటు పరిశ్రమలు, పెట్టుబడులు, ఏపీఐఐసీ విభాగాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు చేస్తున్న ఈ విదేశీ పర్యటనకు జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా బుధవారం అనుమతులు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతితోపాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అభివృద్ధి కోసం సర్కార్ కీలకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా సీఎం చంద్రబాబు విదేశాల్లో పర్యటిస్తూ.. రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే సింగపూర్, దావోస్‌లో సైతం ఆయన పర్యటించారు. విశాఖపట్నం వేదికగా నవంబర్‌లో జరగనున్న ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలను ఇప్పటికే ఆహ్వానించారు. మరోవైపు ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణపాటు పలువురు ఉన్నతాధికారులు ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆ దేశ ప్రభుత్వాధికారులతోపాటు పారిశ్రామికవేత్తలతో ఈ ప్రతినిధి బృందం వరుస భేటీలు నిర్వహిస్తోంది.

# సబ్ స్టేషన్ నిర్మాణ నిర్ణయం ఉప సంహరించుకోవాలి

- విద్యుత్ శాఖ ఎస్ ఈ కి వినతి
- విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని
- ఉన్నత అధికారులకు గుడిసె వాసుల ఫిర్యాదు



**ఖమ్మం , అక్టోబర్ 1 : ( సమయం న్యూస్ ) :** నగరంలోని 20 డివిజన్ పరిధిలోగల రామచంద్రయ్య కాలనీ లోని పకృతి వనం ప్రదేశంలో విద్యుత్ శాఖ చేపడుతున్న సబ్ స్టేషన్ నిర్మాణ నిర్ణయాన్ని ఉపసంహారించుకోవాలని కోరుతూ బుధవారం రామచంద్రయ్య కాలనీ గుడిసె వాసులు విద్యుత్ శాఖ కి ఎస్ ఈ కి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గుడిసె వాసి , ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకుడు పగిడిపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ 20వ డివిజన్ లో గల ఎన్ఎస్పి కాలువ ప్రదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో 2001లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నేపథ్యంలో గత అధికార పార్టీ కీ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఓట్లు వేయలేదని కారణంతో ఆనాడు కార్పొరేటర్ ప్రశాంత లక్ష్మి , ఆమె భర్త జస్వంత్ లు కొన్ని గుడిసెలను అక్రమంగా , బలవంతంగా తొలగించారని ఆరోపించారు. 2021లో ఈ ప్రదేశంలో పర్యావరణ పరిరక్షణ కోసం అని పకృతి వరాన్ని ఏర్పాటు చేశారని , గత నెల 11వ తేదీన ఈ వనంలో 100 చెట్లను , 18వ తేదీన 600 చెట్లను సబ్ స్టేషన్ నిర్మాణం కోసం విద్యుత్ అధికారులు ఆ చెట్లను ఏ శాఖ అనుమతి లేకుండా నరికి వేశారని విమర్శించారు. రెవెన్యూ , ఫారెస్ట్ , మునిసిపల్ శాఖల ఉన్నత అధికారుల అనుమతులు లేకుండా తొలగించారని , ఈ విషయంపై జిల్లా కలెక్టర్ , సిపి , ఫారెస్ట్ ,రెవెన్యూ శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ అంశంలో లోకాయుక్త ఆదేశాల ప్రకారం తొలగించిన ప్రదేశంలోనే తిరిగి గుడిసెలు వేసుకునేలా సహకరించాల్సిన అధికారులు అందుకు విరుద్ధంగా ప్రవర్తిసున్నారని తెలిపారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ కూడా ఇక్కడ సబ్టేషన్ నిర్మాణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మాజీ కేంద్రమంత్రి , ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన బృందంలో గుడిసేవాసులు దీనా కుమారి , మహాలక్ష్మి , నాగమణి, షాహిన్ ,పద్మ, రవి ,సునీత ,వెంకటేశ్వరరావు ,మరియమ్మ, లక్ష్మీ కుమారి ,ఆసియా ,కుమారి ,గోపి ,నాగేశ్వరరావు, శ్రీ విషా తదితరులు ఉన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

**-కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్,అక్టోబర్,01(సమయం న్యూస్) :** ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి,రాజకీయ పార్టీ నాయకులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన :: జిల్లా కలెక్టర్ మైరియు ఎలక్షన్ అథారిటి ప్రతీక్ జైన్.జిల్లాలో జంగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్ల ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల (నియమావళి) పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబ ంధిత సిబ్బందితో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీలవారికీ కలెక్టర్ వివరించారు.మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ డి ఇ ఓ, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డి పి ఓ,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి అధికారులను నియమించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కల్లెక్టేట్ కార్యాలయము లో ఎన్నికల సందర్భంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబరు 08416-23529 కు సంప్రదించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుధీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి ,డి పి ఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -01( సమయం న్యూస్).:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు. కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను నివారించాలి

- కాజిపల్లి మాజీ ఎంపీటీసీ భార్గవ్



**జిన్నారం, అక్టోబర్ 1(సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో సర్వే నంబర్ 181లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ భార్గవ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. విలువైన గ్రామ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి యదేచ్ఛగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ, పలుమార్లు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ మౌనంగా మద్దతు పలుకుతుండడంతోనే ఈ అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. ఆరే కనుసన్నల్లోనే పనులు జరగడం పట్ల తీవ్రంగా స్పందించారు. మాజీ ఎంపీటీసీ భార్గవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల హక్కులను దోపిడీ చేసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకొని అక్రమ నిర్మాణాలను ఆపాలని డిమాండ్ చేశారు. లేకపోతే మరింత తీవ్రంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజల సహకారంతో గ్రామ భూములను కాపాడుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.

# వరంగల్ కోటను సందర్శించిన ఫ్రెంచ్ దేశస్థుడు



**వరంగల్ అక్టోబర్ 1. (సమయం న్యూస్) :** వరంగల్ కోటను సందర్శించడానికి వచ్చిన ఫ్రెంచి దేశస్థుడు కాకతీయ చరిత్ర తెలవడం కోసం కేంద్ర పురావస్తుశాఖ క్యూఆర్ కోడ్ బోర్డులను అక్కడక్కడ నిర్మించడం జరిగింది ఆ క్యూఆర్ కోడ్ ఫ్రెంచ్ దేశస్థుడు స్కాన్ చేసి కాకతీయుల చరిత్రను చూస్తూ ఆనందపడడం జరిగింది

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య.



**సంగారెడ్డి అక్టోబర్01( సమయం న్యూస్). :** విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సా హాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షిం చారు.మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు.అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

# రాయపోల్ డిప్యూటీ తహసీల్దార్ గా రాజేష్.



**రాయపోల్,అక్టోబర్1:** రాయపోల్ డిప్యూటీ తహసీల్దార్‌గా ఆర్.రాజేశ్ బుదవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట రూరల్ డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహించి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సంబంధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ రాజేశం ను తహసీల్దార్ కృష్ణ మోహన్ తో పాటు సిబ్బంది శాలువా తో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.

# పరామర్శ.



**రాయపోల్,అక్టోబర్1:** మండల పరిధిలోని ముంగాజి పల్లి గ్రామానికి చెందిన గట్టు సత్యనారాయణ అనారోగ్యం తో బాధపడుతూ ఆర్ వి ఎం లక్ష్మక్కపల్లి ఆస్పత్రిలో చికిత్సపొంది ఇంటికి తిరిగి వచ్చారు.ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రటరీ ఇగ్బల్ బుదవారం ఆయనను పరామర్శించారు.ఆయన వెంట భూపతి, పరశురాములు, బిక్షపతి,స్వామి,నవీన్,దిల్ రాజు, చింటు,నవీన్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కలిసిన గజ్వేల్ మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బారు అరవింద్



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 1 :** దేవి నవరాత్రుల సమయంలో ప్రతి సంవత్సరం దీక్ష తీసుకుంటున్న కేంద్ర మంత్రివర్యులు ఈ సంవత్సరం కూడా దీక్ష లో ఉండడం వలన మంత్రి బండి సంజయ్ తో కలిసి కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు పాల్గొన్నారు రానున్న సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లలో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు అందరూ కలిసి పనిచేయాలని మంత్రిగారు సూచించారు ఎటువంటి వివాదాలకు లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు

02-10-25 Samayam_Layout 1 10/2/2025 3:46 AM Page 7



# వ్యక్తి పరివర్తన పరిశ్రమే ఆర్ఎస్ఎస్

- జిన్నారంలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న సంఘ్ సభ్యులు



**జిన్నారం, అక్టోబర్ 1 (సమయం న్యూస్):** వ్యక్తి పరివర్తనే చెందితేనే సమాజం పరివర్తన చెందుతుందని, వ్యక్తి పరివర్తన పరిశ్రమే ఆర్ ఎస్ ఎస్ అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంగారెడ్డి జిల్లా ప్రాముఖ్ వక్త బొల్లి నర్సింలు అన్నారు. జిన్నారం లో హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆర్ ఎస్ ఎస్ సంస్థ స్థాపించి నేటికి వంద సంవత్సరాలు పూర్తవుతున్నాయని తెలిపారు. సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు సమాజ పరివర్తనకు, అదేవిధంగా దేశ సేవలో ముందుంటుందని తెలిపారు. భారత మాత ముద్దు బిడ్డలైన మనం భారత జాతి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వ్యక్తి పరివర్తన నుండి కుటుంబ పరివర్తనం, కుటుంబ పరివర్తనం నుండి సమాజ పరివర్తన, సమాజ పరివర్తన నుండి భారత జాతి పరివర్తనం చెందుతుందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిలు మండల హిందూ జాగరణ సమితి అధ్యక్షులు ఆనంద్ చారి, వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ కరుణసాగర్ రెడ్డి లు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బ్రహ్మేందర్ లు సభ్యులు పాల్గొన్నారు.

# రాళ్లకత్వ గ్రామంలో అక్రమ క్రషర్స్ పై హైకోర్టు ఉత్తర్వులు

- కోర్టు ప్రతులను స్థానిక సి ఐ, క్రషర్ యాజమాన్యానికి అందజేత



**జిన్నారం, అక్టోబర్ 1(సమయం న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని రాళ్లకత్వ గ్రామ సర్వే నెంబర్ 286 లో అక్రమంగా కొనసాగుతున్న క్రషర్ యాజమాన్యంపై తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు క్రషర్స్ కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని ఉత్తర్వులు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రాళ్లకత్వ గ్రామ ప్రజలు ప్రత్యక్షంగా క్రషర్ యజమానులకు, స్థానిక జిన్నారం సి.ఐ, ఎస్.ఐలకు అందజేశారు. అనంతరం గ్రామస్థులు శాంతియుత నిరసన చేపట్టి, చట్టబద్ధంగా హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రతినిధులు మాట్లాడుతూ, ఉత్తర్వులను అమలు చేయడంలో నిర్లక్ష్యం కనబరిస్తే క్రషర్ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. అక్రమ క్రషర్స్ వల్ల గ్రామంలో పర్యావరణ సమస్యలు, కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలను గౌరవించి వెంటనే అక్రమ క్రషర్స్ పనులను నిలిపివేయాలని గ్రామస్తులు ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, అక్టోబర్ 01(సమయం న్యూస్) :** బుధవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరి ఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలక్థునిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం, బొల్లారం మున్సిపాలిటీలలో దుర్గమ్మ సన్నిధిలో అన్నదానం



**జిన్నారం, అక్టోబర్ 1(సమయం న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీ, బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జిన్నారం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పోచమ్మ బస్తీ దుర్గమ్మ ఆలయం వద్ద ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి హాజరై భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ భక్తుల కోసం ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారం, పాల్గొనడం వలన దుర్గమ్మ ఉత్సవాలు మరింత విశిష్టత సాధించాయని వారు పేర్కొన్నారు.

# కానిస్టేబుల్ నుంచి ద గ్రూప్ 1 అధికారి గా ఎంపిక

- ఎంపిడిఓ గా ఎంపికైన చిప్ప గణేష్ కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు
- గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ కు కలెక్టర్ అభినందనలు



**పెద్దపల్లి, అక్టోబర్ 01( సమయం న్యూస్):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. లి2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.

## ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు గారిని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



**వరంగల్ అక్టోబర్ 1. (సమయం న్యూస్) :** ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు గారి తల్లి తానిపర్తి ప్రేమలత గారు ఇటీవలే మరణించగా నేడు హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబం సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు

- ప్రారంభించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -01( సమయం న్యూస్).:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో హెల్ప్ లైన్/ ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు సలహాలు, సూచనలు అందిస్తారని, ఎన్నికల విషయమై ఫిర్యాదులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్ లైన్ ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల అక్టోబర్ 1, ( సమయం న్యూస్).:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంబంధిత సమాచారం, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

## 20 వార్డులో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 1 :** స్థానిక కౌన్సిలర్ వంటరు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సతీమణి బిఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు వంటరు ఉమాదేవి ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సతీమణి రమాదేవి స్థానిక వైద్యురాలు రాళ్ల బండి పద్మజ్యోతి 20వ వార్డు మహిళలు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి సంస్కృతి సాంప్రదాయాలు ఎల్లప్పుడూ కొనసాగించాలని తెలియజేశారు

## జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి అక్టోబర్01( సమయం న్యూస్) :** విజయదశమి పండుగ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ విజయదశమి ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందం, ఆరోగ్యం నింపా లని, ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషం వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు
- పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, అక్టోబర్ -01:(సమయం న్యూస్ .):** సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరిగాయని, ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబంధించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు.

గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.

# ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల రోజున ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.




**హన్మకొండ అక్టోబర్( సమయం న్యూస్). :** ఉర్సు రంగాలీల మైదానంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా తేది02-10-2025మధ్యాహ్నం 03:00 గంటల నుండి తేదిబీ 03-10-2025ఉదయం 05:00గంటలవరకు ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు.వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్.,లి ఖమ్మం నుండి వరంగల్ మీదుగా కరీంనగర్, హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలు పున్నెలు క్రాస్ నుండి ఐనవోలు ఆర్చ్,వెంకటాపురం, కరుణాపురం మీదుగా వెళ్లవలెను, లి కరీంనగర్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు,కొత్తపేట, ఎనుమముల, లేబర్ కాలనీ, తెలంగాణ జంక్షన్, ఫోర్ట్ రోడ్ జంక్షన్ మీదుగా వెళ్లవలెను,లి హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్ళవలసిన వాహనాలు కరుణాపురం, వెంకటాపురం, ఐనవోలు, పున్నెలు క్రాస్ నుండి వెళ్లవలెను.ఉర్సు గుట్టకు వచ్చే వాహనాల కోసం క్రింది ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడము జరిగినదిహన్మకొండ హంటర్ రోడ్ నుండి ఉర్సు గుట్టకు వచ్చే వాహనాలు కొలంబో హాస్పిటల్, నగర్ ఎదురుగా గానుగ ఆయిల్ పాయింట్ దగ్గర,ఆకుతోట ఫంక్షన్ హాల్,నాని గార్డెన్ మరియు స్కూల్ నందు మీ యొక్క వాహనాలను పార్కింగ్ చేయగలరు.కడిపికొండ నుండి వచ్చే వాహనాలు భారత్ పెట్రోల్ పంపు దగ్గర పార్కింగ్ చేయగలరు,జంక్షన్ నుండి వచ్చే వాహనాలు, లక్ష్మీ ఫంక్షన్ హాల్ ఒపెన్ ప్లేస్, తాళ్ల పద్మావతి కాలేజ్ దగ్గర పార్కింగ్ చేయగలరు,కరీమాబాద్ నుండి వచ్చే వాహనాలు భీరన్న గుడి దగ్గర పార్కింగ్ చేయగలరు,

# సిజిఈహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలన.

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

**హన్మకొండ అక్టోబర్ 01(సమయం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వరంగల్ జిల్లాకు మంజూరైన సిజిఈహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ భవనం కోసం పలు ప్రభుత్వ కార్యాలయాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం పరిశీలించారు. ముందుగా హనుమకొండలోని కుడా కార్యాలయంలోని భవనాలను పరిశీలించి వాటి వివరాలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య, కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేయూ క్రాస్ రోడ్డు సమీపంలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ భవనాన్ని పరిశీలించారు. అదేవిధంగా కాజీపేట లోని మున్సిపల్ కార్యాలయంలోని గదులను ఎంపీ,కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ పరిశీలించి డిప్యూటీ కమిషనర్ రవీందర్ ను మున్సిపల్ కార్యాలయంలోని ఖాళీగా ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్ ఆటోనగర్ సమీపంలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని గదులను పరిశీలించి వాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య సేవలను అందించేందుకు సిజిఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం, సదుపాయాలు, తదితర అంశాలను గురించి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ వరంగల్ జిల్లాల డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, ఇతర అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, భావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొలి సెల్ఫ్ త్రీ వీలర్ ఆటో.

## డ్రైవరు ఉండడు.. ఎక్కడికో చెబితే తీసుకెళ్లే ఆటో వస్తోంది..



**హైదరాబాద్ అక్టోబర్01(సమయం న్యూస్) :** ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఎలక్ట్రిక్ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది.స్వయంగతి ఆటో.. 10.3%ఎౌస్త్ర% బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇందులో కంపెనీ ఈవీ ప్లాట్‌ఫాంతో పాటు ఏఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జీపీఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగాఔవిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి.

# అధిక లాభం ఆశ చూపి కోట్లల్లో దోచేస్తున్న ముఠా అరెస్ట్



**హనుమకొండ, అక్టోబర్ 01(సమయం న్యూస్) :** పెట్టిన పెట్టుబడికి అధిక మొత్తంలో లాభం ఆశ చూపిస్తూ ప్రజల నుండి కోట్ల రూపాయలను దోచేసిన నలుగురు సభ్యుల ముఠాను టాస్క్ ఫోర్స్, పాలకుర్తి పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి 5లక్షల92వేల రూపాయలతో పాటు, 684.5 గ్రాముల బంగారు నాణాలు,150 గ్రాముల బంగారు ఆభరణాలు,ఒక కారు సెల్ ఫోన్లు, ల్యాప్ టాప్, రసీదు పుస్తకాలు, క్యాష్ కౌంటింగ్ మిషన్, చెక్ బుక్స్, స్టాంప్స్ తో పాటు పొలాలు, ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాలు :

1.తెప్పాలి సైదులు, తండ్రి పేరు బిక్షం, వయస్సు 55, స్వగ్రామం గడ్డి పల్లి, సూర్యాపేట జిల్లా. ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

2. మనుబోతుల రామకృష్ణ, తండ్రి పేరు సాయిరామ్, వయస్సు 36, నందిగామ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ప్రస్తుత నివాసం పాలకుర్తి మండల కేంద్రం, జనగామ జిల్లా.

3. పొడిల సురేష్ కుమార్, తండ్రి పేరు వెంకటనర్సయ్య, వయస్సు 35, స్వగ్రామం పెన్ పహాడ్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం, పాలకుర్తి, జనగామ జిల్లా.

4.పొడిల శ్రీధర్, తండ్రి ఆంజనేయులు, వయస్సు 30, స్వగ్రామం హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లా, ప్రస్తుత నివాసం పాలకుర్తి, జనగామ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ.. పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితుడు తెప్పాలి సైదులు తన భార్య నారాయణమ్మ పేరు మీద హెబ్సిబా పేరుతో ఒక సంస్థను 2023 సంవత్సరంలో ఏర్పాటు చేసాడు. అనంతరం ప్రధాన నిందితుడు 2024 సంవత్సరంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అధిక లాభాలు ఆశ చూపిస్తూ చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. ఈ చిట్టీ లో చేరే వారు ముందుగా ఆరు వేల రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. సభ్యులు చెల్లించిన డబ్బులో నాలుగు వేలు తన వద్దనే డిపాజిత్ చేసుకొని మిగితా రెండు రెండు వేల రూపాయలకు సభ్యులకు ఈ సంస్థపై నమ్మకం నమ్మకం కలిగేందుకు సభ్యులకు రెండు వేల రూపాయల విలువ వస్తువులను అందజేస్తాడు వాస్తవంగా ఈ వస్తువుల విలువ కేవలం మూడు వందలు మాత్రమే వుంటాయి. ఈ సంస్థ లో ఒక సభ్యుడు ఎన్ని సభ్యత్వాలైన పొందవచ్చు. ఇందులో జాయిన్ అయిన ప్రతి సభ్యుడికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 20 నెలల పాటు డబ్బు ను తిరిగి అందజేసేవాడు. ప్రధాన నిందితుడు మిగితా నిందితులతో కలసి గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని సుమారు 28, 493 సభ్యత్వాలను నమోదు చేసుకోవడంతో పాటు వీరి నుండి 4వేల రూపాయల చొప్పున మొత్తం 11 కోట్ల39 లక్షల రూపాయలు ప్రజల డబ్బు ను తన వద్దనే భద్రపరుచుకొని వ్యాపారం నిర్వహిస్తున్నాడు. అదే కాకుండా నిందితుడు సభ్యులకు కేవలం మూడు వందల రూపాయల విలువ వస్తువులను అందజేయడం ద్వారా మరో4కోట్ల 84 లక్షల రూపాయలను మోసం చేసినట్లుగా పోలీసుల దర్యాప్తు లో నిర్ధారణ అయింది.ముఖ్యంగా ప్రజలు అత్యాశతో ఈ సంస్థ లో లక్షల్లో పెట్టుబడి కూడా జరిగింది. ఈ సంస్థపై పోలీసులకు పలు పిర్యాదులు రావడంతో పాటు ఈ ముఠా సభ్యులు ప్రజల సొమ్ము తో తప్పించు పారిపోయే ప్రమాదాన్ని గుర్తించిన పోలీసులు ముఠా సభ్యులను అదుపులోకి విచారించగా ఈ ముఠా పాల్పడే మోసం పోలీసులకు వెల్లడించడంతో పాటు ఈ ముఠా వసూల్ చేసిన డబ్బును వివిధ 17 బ్యాంకుల్లో జమ చేసినట్లుగా గుర్తించిన పోలీస్ అధికారులు, 5కోట్ల 48 లక్షల, 64 వేల రూపాయలకు సంబంధించి ఎలాంటి లావా దేవీలు జరగకుండా బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడం జరిగిందని.

ప్రధాన నిందితుడు పై గతంలో మెదక్, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇల్లందు, ఎల్. బి నగర్ పోలీస్ స్టేషన్ల లో సుమారు పదికి పై గా చీటింగ్ కేసులు ఉన్నట్లు వరంగల్ సీపీ వెల్లడించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ ప్రజలు అధిక మొత్తం లో లాభం వస్తున్నది అని బోగస్ కంపెనీ లను నమ్మి ఎక్కువ మొత్తం లో డబ్బులు జమ చేస్తే ఎప్పుడో ఒకప్పుడు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేస్తారు అప్పుడు మొత్తం నష్టపోతారు. ఇటువంటి మోసాగాళ్ల మాటలు నమ్మకుండా డబ్బులు పెట్టుబడి పెట్టేముందు జాగ్రత్తగా ఆలోచించాలి తక్కువ సమయం లో ఎక్కువ లాభం వస్తున్నదని చెబితే ఎవరు నమ్మవద్దని సీపీ ప్రజలకు సూచించారు.

ఈ ముఠా పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్న పేట, టాస్క్ ఫోర్స్ ఏసీపీ నర్సయ్య, మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ పవన్, పాలకుర్తి సిఐ జానకీరాం రెడ్డి, పాలకుర్తి ఎస్. ఐ, టాస్క్ ఫోర్స్ ఎస్. ఐ వంశీ కృష్ణ, దిలీప్,తో టాస్క్ ఫోర్స్ మరియు పాలకుర్తి పోలీస్ సిబ్బంది ని పోలీస్ అధికారులు, సిబ్బందిని సీపీ అభినందించారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్థ నారి స్వశక్తి పరివార్ హెల్త్ క్యాంప్

-డాక్టర్. రూబియా నాజ్

**యాలల మండలం,అక్టోబర్,01(సమయం న్యూస్)**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా గత నెల పది హెడు తేదీ నుండి స్వస్త నారి స్వశక్తి పరివార్ అనే హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈరోజు చివరి క్యాంప్ వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి యాలాల ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రూబియా నాజ్ మాట్లాడుతూ కుటుంబానికి స్త్రీలు



వెన్నుముక లాంటివారు కనుక స్త్రీలలో యొక్క ఆరోగ్యం చాలా ముఖ్యం స్త్రీలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది కుటుంబం బాగుంటే దేశం బాగుంటుంది అని ఆమె తెలిపారు. ఈ క్యాంపులో మొత్తం 126 మందికి పరీక్ష నిర్వహించడం జరిగింది. క్యాంపులో డాక్టర్ ఖలీల్ జనరల్ మెడిసిన్స్, డాక్టర్ మౌనిక గాయనో కాళోజిస్ట్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్. తుల్జారం,డాక్టర్. భువనేశ్వరి డాక్టర్. శ్రవంతి, వైష్ణవి, టీబి సూపర్వైజర్ రాహత్, ఎంపీహెచ్ఏ శోభరాణి,ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు

## తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి




**హైదరాబాద్, అక్టోబర్ 1 (సమయం న్యూస్):** రాష్ట్ర ప్రజలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను దేశవ్యాప్తంగా జరుపు కుంటున్నామని ఆయన చెప్పారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలా య్ తీసుకోవడం, పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం, శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవ డం తెలంగాణకు ప్రత్యేకమని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.ప్రజలందరు సుఖసంతోషాలతో దసరా పండుగ ఘనంగా జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆకాంక్షించారు.

# విజయదశమి శుభాకాంక్షలు

## తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**హైదరాబాద్, అక్టోబర్ 1 (సమయం న్యూస్):** చెడుపై మంచి సాదించిన విజయానికి ప్రతీక విజయదశమి. ఈ విజయదశమి పండుగ సందర్భంగా మీరు చేపట్టిన అన్ని పనులలో సంపూర్ణ విజయాలను సాధించాలని మనఃస్పూర్తిగా కోరుకుంటూ, మీరందరూ బంధుమిత్ర సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి దసరాను ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ అందరికీ దసరా పండగ శుభాకాంక్షలు.



# కొడంగల్ హరే కృష్ణ మూమెంట్‌లో బతుకమ్మ సంబరాలు

**కొడంగల్ మున్సిపాలిటీ(మం)అక్టోబర్,01(సమయం న్యూస్)**

తెలంగాణలో వైభవంగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణం లోని హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కేంద్రీకృత వంటశాలలో ఆయుధ పూజా కార్యక్రమాలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో కొడంగల్ నియోజకవర్గంలోని 8 మండలాలలో గల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కొన్ని నెలలుగా ఉచిత నాణ్యమైన అల్పాహారాన్ని హెచ్.కె.ఎం. చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని, రాబోయే రోజుల్లో మరింత నాణ్యమైన, రుచికరమైన అల్పాహారాన్ని అందిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా కృషి చేస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ శ్రీకాంత్, డిప్యూటీ మేనేజర్లు కృష్ణచైతన్య, రవీంద్ర, హెచ్.ఆర్. తరుణ్, మండలాల అనుసంధాన బాధ్యులు రాజేష్ కుమార్, ఎక్జి క్యూటివ్ రవికుమార్, రామ్, సిబ్బంది పాల్గొన్నారు.




# ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**బొంరస్ పేట మండలం, అక్టోబర్,01(సమయం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండలంలో పర్యటించిన ఆయన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డ్స్ విడుదల చేశారు. అనంతరం దుర్గమాత అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కోట్ల యాదగిరి, మండల మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, సమన్వయ కమిటీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దేశ్య నాయక్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, రవి గౌడ్,ఆనంద్ గౌడ్, ఎన్కెపల్లి రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబసమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని.



**వరంగల్ అక్టోబర్ 1. (సమయం న్యూస్) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, వారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు, శ్రీమతి శ్రీ డాక్టర్ నాయిని శ్రీ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి..ఈ సందర్భంగా భద్రకాళి ఆలయంలో లలిత మహా త్రిపుర సుందరి యాగం నిర్వహించారు. అనంతరం మహా అన్నదానా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకుముందు కుటుంబసమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# జీహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లో ఘనంగా దుర్గాష్టమి పూజలు





**హైదరాబాగ్ అక్టోబర్ ,01( సమయం న్యూస్). :** విజయ దశమి( దసరా) పండుగ నేపథ్యంలో బల్దియా హెడ్ ఆఫీసులో దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు.

మేయర్ గద్వాల్ విజయ లక్ష్మీ తన ఛాంబర్ లో కుటుంబ సభ్యులు అదే విధంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన రెడ్డి మొదటి సారిగా కమీషనర్ ఛాంబర్ లో దుర్గాష్టమి పూజలు కమీషనర్ ఆర్ వి కర్ణన్ నిర్వహించారు ఈ పూజలలో మేయర్ తన భర్త తో కలిసి పూజలు నిర్వహించడం మొదటి సారి అని జి హెచ్ ఎం సి ఉద్యోగులు తెలిపారు.



# జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ 18004251939 ఏర్పాటు

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ అక్టోబర్ 01(సమయం న్యూస్) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్ పి టి సి, ఎం పి టి సి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికలకు సంబంధించి సమాచారం, సందేహాలకు కంట్రోల్ రూమ్ టూల్ ఫ్రీ నం. 18004251939 కాల్ చేయవచ్చని తెలిపారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.



**రాయపోల్,అక్టోబర్1:**తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బతుకమ్మలను మహిళలు కీర్తించారు. సాంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. ఓక్కేసి...పువ్వేసి చందమామ...ఒక్క జామాయే చందమామ..బతుకమ్మ,బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడారు.బుదవారం మండల కేంద్రం రాయపోల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. అన్ని ప్రధాన వీధులలో బతుకమ్మలను ఒక్కదగ్గర చేర్చి పాటలకు అనుగుణంగా లయబద్ధంగా చప్పట్లు చరుస్తూ ఆటలు ఆడారు.

# "ఇంటికి వెలుగు ఇల్లాలు"..

● డాక్టర్ ఎం. శ్రీనివాస్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గజ్వేల్ డివిజన్ .



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 1 :** సిద్దిపేట గజ్వేల్ మండలం అహ్మదీ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్"కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన ప్రధానమంత్రి మాతృ వందన పథకం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తో "ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం" లో భాగంగా ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహ్మదిపూర్ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈరోజు ప్రధానంగా పీడియాట్రిషన్ డాక్టర్ రాము. ఈ. ఎన్. టి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి సుమన్. జనరల్ మెడిసిన్. స్పెషలిస్ట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళలకు బిపి, షుగర్ , నోటి, రొమ్ము, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు, టెలి మానస్ సేవలు, సీకల్ సెల్ ఎనీమియా వంటి పరీక్షలను నిర్వహించడం జరిగింది ఇందులో సుమారు 102 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ఎం. శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులనుదేశించి మాట్లాడుతూ ఇంటికి వెలుగు ఇల్లాలు మహిళా ఆరోగ్యం సమాజానికి తొలిమెట్టు ఒక ఇంట్లో ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తన పిల్లలు తన కుటుంబము ఆరోగ్యంగా ఉంటుందని కొనియాడినారు. మాతృ వందన కార్యక్రమం ద్వారా విశేష స్పందన లభించింది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మహారాజ్, జనరల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ వెంకట్, మన్విత, డేనిటాలోజిస్ట్ డాక్టర్ సుస్మిత, డెంటల్ డాక్టర్ శ్రీజ, జనరల్ మెడిసిన్ డాక్టర్, శృతి . ఎం. పి. హెచ్ .ఈ. ఓ. సత్యనారాయణ రెడ్డి పీ.హెచ్.ఎన్ . రోజులిన్ హెల్త్ సూపర్వైజర్ శోభారాణి,ఫార్మసి ఆఫీసర్ రుతు ప్రమీల, నర్సింగ్ ఆఫీసర్ మాధవి స్థానిక ఏఎన్ఎం ప్రభావతి. మరియు ఆశా కార్యకర్తలు అరుణ ,స్వప్న, స్వరూప ,రాణి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 1 :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి బుదవారం బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎన్ సీ రాజమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని ప్రపంచ వ్యాప్తంగా బతుకమ్మ పండుగకు మంచి ఆదరణ ఉందని,ప్రపంచంలో అందరూ పువ్వులతో దేవతలను పూజిస్తే తెలంగాణలో పువ్వులను దేవతలుగా పూజించే గొప్ప సాంప్రదాయం ఉన్నదని మహిళలు చిన్నారులు సంతోషంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలు కుటుంబ సమేతంగా ఆనందంగా నిర్వహించుకునే పండుగ అని అన్నారు వారితో పాటు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

02-10-25 Samayam_Layout 1 10/2/2025 3:46 AM Page 10





నూతనంగా డిజిపి గా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీ.జీ గా భాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణ రావు ను మర్యాద పూర్వకంగా కలిశారు .



తెలంగాణ డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత శివధర్ రెడ్డి గౌరవ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# స్తానిక సంస్థల ఎన్నికల సిబ్బందికి అధికారులకు శిక్షణ.




**నిర్మల్ అక్టోబర్01( సమయం న్యూస్). :** జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం, ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలన్న విషయాలు అధికారులకు వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చడంలో ప్రతి అధికారికి పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగ్రో రైతు సేవా కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ యూరియా పంపిణీ పరిశీలన



**మహబూబ్ నగర్ అక్టోబర్01( సమయం న్యూస్). :** చిన్నచింతకుంట మండల కేంద్రం లో ఆగ్రో రైతు సేవా కేంద్రం-2 ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తనిఖీ చేశారుయూరియా, ఎరువుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు,పంపిణీ సక్రమంగా జరుగుతుందా తెలుసుకున్నారు. రైతులకు యూరియా ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని సూచించారు ఆగ్రో రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులకు కచ్చితంగా రైతులకు రసీదులు ఇవ్వాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేదని ఎప్పటికప్పుడు కొరత లేకుండా రైతులకు ఆగ్రోస్ కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు, జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్,మండల వ్యవసాయ అధికారి,తదితరులు ఉన్నారు

# ఎంపీటీసీ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి,

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి.



**మహబూబ్ నగర్ అక్టోబర్ 01( సమయం న్యూస్).:** జిల్లాలో జరగబోయే ఎం.పి.టి.సి జడ్.పి.టి.సి గ్రామపంచాయతీ సర్పంచ్, ఎన్నికల నిర్వహణకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు, బుధవారం కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ లో రాజకీయ పార్టీ ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు, సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) ని పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు, జిల్లాలో జడ్.పి.టి.సి, ఎం.పి.టి.సి,రెండు విడతల్లో,గ్రామ పంచాయతీ మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటినీ,ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయ పరిమితి ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ కు వివరించారు ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,లను నియమించినట్లు తెలిపారు ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు,ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి.ఈ.ఓ,వెంకటరెడ్డి,డి.పి.ఓ పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్,రాజకీయ పార్టీల ప్రతినిధుల, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సీన్ రివర్స్.. ఆఫీసులకు భారీగా తగ్గిన డిమాండ్

- 48 శాతం డౌన్!
- ఆఫీస్ స్పేస్ సింగ్ లికొంత కాలంగా
- హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ పడిపోయిందన్న సంగతి తెలిసిందే

**హైదరాబాత్ అక్టోబర్01( సమయం న్యూస్).:** 2023-24లో బాగానే ఉన్నా.. ఇటీవల హైడ్రా రాకతో పరిస్థితి మారిపోయింది. చాలా కాలం తర్వాత.. హౌసింగ్ సేల్స్ హైదరాబాద్‌లో పెరుగుతాయని ఇటీవల ప్రాప్ ఈక్విటీ ఒక రిపోర్ట్ విడుదల చేయగా.. ఇప్పుడు కొల్లియర్స్ రిపోర్ట్ వేరే చెబుతోంది. ఇక్కడ ఆఫీసులకు భారీగా డిమాండ్ తగ్గిందని.. ఏకంగా 48 శాతం పతనం అయినట్లు అంచనా వేసింది. Hyderabad Office Space : హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదిద్దు కుంటోంది. ఇక్కడికి భారతదేశంలోని దిగ్గజ కంపెనీలు సహా.. విదేశాల నుంచి మల్టీ నేషనల్ కంపెనీలు , జీసీసీలు కూడా క్యూ కడుతున్నాయని చెప్పొచ్చు. ముఖ్యంగా హైటెక్ సిటీ, గచ్చిబౌలిల్లో కొత్త ఆఫీసుల్ని తెరుస్తున్నాయి. ఇంకా దిగ్గజ విదేశీ బ్యాంకులు, ఇ- కామర్స్, టెక్ సంస్థలు ఇంకా ఇతర ఆర్థిక సంస్థలు కూడా హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. దీంతో గత కొన్నేళ్లుగా హైదరాబాద్ నగరం రియల్ ఎస్టేట్ మార్కెట్లోనూ జోరు చూయించింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి ఇతర పెద్ద పెద్ద నగరాలతో పోటీ పడింది.ఇప్పుడు మాత్రం పరిస్థితి మారిపోయినట్లు కనిపిస్తోంది. జులై - సెప్టెంబర్ సమయంలో.. ఆఫీస్ స్పేస్ లీజింగ్ డిమాండ్ హైదరాబాద్‌లో భారీగా తగ్గినట్లు అంచనా వేసింది ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కొలియర్స్ ఇండియా. ఈ మేరకు.. ఒక రిపోర్ట్ విడుదల చేసింది. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఈ కాలంలో ఆఫీస్ స్పేస్ లీజింగ్ కాస్త తగ్గి 172 లక్షల చదరపు అడుగులకు పరిమితం అవుతుందని పేర్కొంది. ఇక్కడ ముఖ్యంగా హైదరాబాద్ సహా బెంగళూరు, ఢిల్లీ- లో డిమాండ్ భారీగా తగ్గిందని అంచనా వేసింది.ఏడాది కిందట ఇదే సమయంలో చూస్తే.. ప్రధాన నగరాల్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 174 లక్షల చదరపు అడుగులుగా ఉంది. ఈ ఏడాది మూడో త్రైమాసికంలో (జులై- సెప్టెంబర్) 3 నెలల కాలంలో హైదరాబాద్‌లో వర్క్ స్పేస్ డిమాండ్ 48 శాతం తగ్గనున్నట్లు తెలిపింది. ఏడాది కిందట 29 లక్షల చదరపు అడుగులుగా ఉండగా.. ఈసారి అది 15 లక్షల చ. అడుగులకు పడిపోతున్నట్లు అంచనా వేసింది. ఢిల్లీ-%చీజ=% ప్రాంతంలో 24 లక్షల చ. అడుగుల నుంచి.. 16 లక్షల చదరపు అడుగులకుబీ బెంగళూరులో 63 లక్షల చదరపు అడుగుల నుంచి 47 లక్షల చదరపు అడుగులకు (25 శాతం డౌన్) చేరుతుందని తెలిపిందిఇదే సమయంలో ముంబై, చెన్నై, పుణెల్లో మాత్రం వర్క్ స్పేస్ డిమాండ్ భారీగా పెరుగుతుందని తెలిపింది. ఇక్కడ చెన్నైలో ఏకంగా 86 శాతం వృద్ధి కనిపించనుందని తెలిపింది. ఇక్కడ 3 నెలల కాలంలో 14 లక్షల చ. అడుగుల నుంచి 26 లక్షల చ.అడుగులకు పెరుగుతుందని అంచనా వేసింది. ముంబైలో 76 శాతం, పుణెలో 42 శాతం పెరుగుతుందని కొలియర్స్ ఇండియా తెలిపింది. కోల్‌కతాలో మాత్రం ఫ్లాట్‌గా ఉంటుందని వెల్లడించింది. హౌసింగ్ సేల్స్ విషయంలో మాత్రం.. హైదరాబాద్ నగరంలో ఈ కాలంలో స్వల్పంగా పెరుగుతుందని ఇటీవల ప్రాప్‌ఈక్విటీ అంచనా వేయడం గమనార్హం. ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో మాత్రం సీన్ రివర్స్ అయింది.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ అక్టోబర్01( సమయం న్యూస్)**

గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు - 2025 సందర్భంగా జిల్లా మీడియా సెంటర్ ప్రారంభం

గ్రామపంచాయతీలు, MPTC/ZPTCల రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సెంటర్ , ఎంసీఎంసి ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, తిరుమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు మీడియా కీలకపాత్ర పోషించనుందన్నారు .గ్రామపంచాయతీలు, MPTC/ZPTCల రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో, మీడియా లో ప్రచురితమయ్యే సమాచారం న్యాయపరంగా, నియమ నిబంధనలకు లోబడిఉండాలనిఎన్నికల సమయంలో "పెయిడ్ న్యూస్" అనే పై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా వేసిందన్నారు . పెయిడ్ న్యూస్‌ను గుర్తించేందుకు జిల్లా స్థాయి






మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు.

ప్రచార మాధ్యమాలు తగిన నైతికత ఎన్నికల ప్రవర్తన నియమావళి (Model Code of Conduct) ను పాటించాలన్నారు. ఒకవేళ అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలు మీడియా ద్వారా చెల్లింపు ఆధారంగా ప్రచారం చేయించినట్లుగా గుర్తిస్తే, ఆ ఖర్చు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కల్లో చేర్చబడుతుందని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

02-10-25 Samayam_Layout 1 10/2/2025 3:46 AM Page 11



# బీసీసీఐకి సారీ చెప్పిన నఖ్వీ

**ఆసియా కప్ ఫైనల్ తర్వాత చెలరేగిన ట్రోఫీ వివాదం**
**బీసీసీఐకి క్షమాపణలు చెప్పిన పాక్ బోర్డు చీఫ్ మోహ్సిన్ నఖ్వీ**
**తప్పు జరిగిందని అంగీకరించినా ట్రోఫీ తిరిగివ్వడానికి నిరాకరణ**
**కప్పు కావాలంటే భారత కెప్టెన్ దుబాయ్ రావాలంటూ కొత్త మెలిక**
**నఖ్వీ డిమాండ్‌ను తిరస్కరించిన బీసీసీఐ.. మరింత ముదిరిన వివాదం**



ఆసియా కప్ 2025 ఫైనల్ అనంతరం చెలరేగిన ట్రోఫీ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చీఫ్ మోహ్సిన్ నఖ్వీ ఎట్టకేలకు దిగివచ్చారు. బీసీసీఐకిఆయన క్షమాపణలు తెలిపారు. అయితే, ట్రోఫీని తిరిగి ఇచ్చే విషయంలో మాత్రం ఆయన ఓ కొత్త మెలిక పెట్టారు. కప్పు కావాలంటే భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్వయంగా దుబాయ్‌లోని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) కార్యాలయానికి వచ్చి తీసుకోవాలని షరతు విధించారు.

సెప్టెంబర్ 28న జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే, ఏసీసీ ఛైర్మన్‌గా కూడా ఉన్న మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో ఆగ్రహానికి గురైన నఖ్వీ, ప్రెజెంటేషన్ కార్యక్రమాన్ని రద్దు చేసి ట్రోఫీని, పతకాలను మైదానం నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ ఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ పరిణామాల నేపథ్యంలో నిన్న జరిగిన ఏసీసీ సమావేశంలో నఖ్వీ తన వైఖరిని మార్చుకున్నారు. ఫైనల్ రోజున జరిగిన ఘటనపై బీసీసీఐకి విచారం వ్యక్తం చేశారు. పరిస్థితి అంతగా ముదరకుండా ఉండాల్సిందని ఆయన అంగీకరించినట్టు సమాచారం. అయితే, ఇదే సమావేశంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, నఖ్వీ ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. ఆసియా కప్ ట్రోఫీ ఏసీసీకి చెందినదని, పీసీబీ చీఫ్‌కు కాదని స్పష్టం చేశారు. గెలిచిన జట్టుకు ఇవ్వకుండా ట్రోఫీని, పతకాలను తన హోటల్ గదికి తీసుకెళ్లడం సరికాదని విమర్శించారు. తక్షణమే ట్రోఫీని భారత జట్టుకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి ముందు, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా మాట్లాడుతూ, పాకిస్థాన్ సీనియర్ నాయకుడైన నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోకూడదని తాము స్పృహతోనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అంతమాత్రాన ట్రోఫీని ఆయన తనతో తీసుకెళ్లే హక్కు లేదని, ఇది చాలా దురదృష్టకరమని, క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తాజాగా నఖ్వీ క్షమాపణ చెప్పినప్పటికీ, ట్రోఫీని తిరిగి ఇచ్చేందుకు పెట్టిన షరతును బీసీసీఐ వెంటనే తిరస్కరించింది. ఫైనల్ జరిగిన రోజున అవసరం లేనిది, ఇప్పుడు భారత కెప్టెన్ ట్రోఫీ కోసం దుబాయ్ ఎందుకు వెళ్లాలని ప్రశ్నించింది. ఈ వివాదం భారత్-పాకిస్థాన్ క్రికెట్ సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చింది.

## పీసీబీ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయండి

### మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఛైర్మన్ బాధ్యతల నుంచి మోహ్‌సీన్ నఖ్వీ తప్పుకోవాలని ఆ జట్టు మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు.



ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు వైఫల్యం నేపథ్యంలో అఫ్రిది ఈ ప్రతిపాదన చేశాడు. పాకిస్థాన్ మంత్రిగా.. పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ న్యాయం చేయలేకపోతున్నాడని అభిప్రాయపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపే ఛైర్మన్ కావాలని అఫ్రిది నొక్కి చెప్పాడు.ఆసియా కప్ 2025 టోర్నీలో పాకిస్థాన్ జట్టు భారత్ చేతిలో ఘోర పరాజయాలను ఎదుర్కొంది. భారత్‌తో ఆడిన మూడు మ్యాచ్‌లకు మూడింటిని పాకిస్థాన్ ఓడిపోయింది. ఫైనల్లో పోటీ ఇచ్చినా తొలి రెండు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా కూడా నఖ్వీ వ్యవహరిస్తున్నాడు. కీలక పదవుల్లో ఉన్న నఖ్వీ పూర్తిగా సలహాదారుపై ఆధారపడుతున్నాడని అఫ్రిది ఆరోపించాడు.పీసీబీ ఛైర్మన్, పాకిస్థాన్ మంత్రి అయిన మోహ్‌సిన్ నఖ్వీ సాబ్‌కు నా అభ్యర్థన, సలహా ఏంటంటే.. పీసీబీ ఛైర్మన్ బాధ్యతల నుంచి వీలైనంత త్వరగా తప్పుకోవాలి. పీసీబీ అనేది పాకిస్థాన్ మంత్రిత్వ శాఖ కంటే పూర్తిగా భిన్నమైనది. కాబట్టి పీసీబీకి ఆయన దూరంగా ఉండాలి. పాకిస్థాన్ క్రికెట్‌కు ప్రత్యేక శ్రద్ధ, సమయం కేటాయించే వ్యక్తి అవసరం. నఖ్వీ పూర్తిగా సలహాదారులపైనే ఆధారపడుతున్నారు. ఈ సలహాదారులు ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారు. క్రికెట్ గురించి తెలియదని ఆయనే స్వయంగా చెప్పారు. కాబట్టి ఆట గురించి తెలిసిన వ్యక్తులను పీసీబీ ఛైర్మన్‌గా, సలహాదారులుగా నియమించాలి.'అని అఫ్రిది విజ్ఞప్తి చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీ సందర్భంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. అయితే ఈ ఘటనపై పీసీబీ ఛైర్మన్‌గా నఖ్వీ అనవసర వివాదాన్ని సృష్టించాడు. మ్యాచ్ రిఫరీని తొలగించాలంటూ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. ఐసీసీ పట్టించుకోకపోవడంతో టోర్నీ నుంచి తప్పుకుంటామని బెదిరింపులకు దిగాడు. ఇక ఆసియా కప్ ఫైనల్ అనంతరం నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకునేందుకు భారత్ నిరాకరించడంతో.. ఆ టైటిల్‌ను ఆటగాళ్లకు ఇవ్వకుండా తన వెంట తీసుకెళ్లిపోయాడు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేయగా.. క్షమాపణలు చెప్పిన నఖ్వీ.. టైటిల్ కావాలంటే ఏసీసీ ఆఫీస్‌కు వచ్చి తీసుకెళ్లాలని కండిషన్ పెట్టాడు. దాంతో మరింత ఆగ్రహానికి గురైన బీసీసీఐ.. ఐసీసీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైంది.



## టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యెస్ట్ రేటింగ్స్

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్‌లో ఈ ఫార్మాట్‌లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు.కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్ సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఆసియా కప్‌లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్‌కు చేరుకున్నాడు.బౌలింగ్ విషయానికొస్తే, టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్ ప్లేస్‌లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్‌లో 17 వికెట్లతో టాప్‌లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్‌తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్‌లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు.కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 200.00 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్‌లు, 32 ఫోర్లు ఉన్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్‌తో 6 ఇన్నింగ్స్‌ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్‌లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజేతగా నిలిపాడు.

## శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్?లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్?లో శ్రీలంకపై టీమ్ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్?జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్?ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269-8 పరుగులు చేసిం. ఇక డక్?వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్?ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్? డౌన్‌లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు.ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్‌కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్?రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్‌ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.

## ప్రాక్టీస్ సెషన్‌కు పలువురు ఆటగాళ్లు దూరం

ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సిద్ధమైంది. గురువారం(అక్టోబర్ 2) నుంచి అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ చేరిన భారత జట్టు ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఈ ఇంటెన్స్ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ దూరంగా ఉన్నారు.ఆసియా కప్ 2025 ఫైనల్ ఆడిన ఈ ముగ్గురు ఆటగాళ్లు.. అలసటను తొలగించుకునేందుకు ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ప్రాక్టీస్ సెషన్‌ను పర్యవేక్షించాడు. మూడు గంటల పాటు సాగిన ఈ ప్రాక్టీస్ సెషన్ లైట్ వార్మప్‌తో మొదలైంది.ఆ తర్వాత ఫీల్డింగ్ ప్రాక్టీస్‌తో పాటు నెట్స్‌లో ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ నెట్స్‌లో స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. మిడిలార్డర్ బ్యాటర్లు సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ భారీ షాట్లు సాధన చేశారు. గిల్.. పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశారు. ఈ ఇద్దరూ ఆటగాళ్లు భారత్-ఏ తరపున.. ఆస్ట్రేలియా-ఏతో టెస్ట్ సిరీస్ ఆడారు. బౌలింగ్ రిథమ్‌ను అందుకునేందుకు శ్రమించారు. గంభీర్.. ఈ మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను పలుమార్లు పరిశీలించాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమ్ కాంబినేషన్‌ను ఎంపిక చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా-ఏతో శతకం సాధించిన దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. నితీష్ కుమార్ రెడ్డితో జట్టుకు బ్యాటింగ్‌తో పాటు అదనపు పేస్ ఆప్షన్ లభించనుంది. మరోవైపు వెస్టిండీస్ జట్టు వర్షం కారణంగా ఇండోర్ నెట్స్‌కే పరిమితమైంది. అరగంట మాత్రమే సాధన చేసింది. ఈ మ్యాచ్ పిచ్ కండిషన్స్ స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు జడేజా కీలకం కానున్నాడు.










## వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల హవా

వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు దుమ్మురేపారు. ఒకే రోజు రెండు స్వర్ణాలతో పాటు నాలుగు మెడల్స్‌ను గెలుచుకున్నారు. మంగళవారం జావెలిన్ త్రోలో రెండు బంగారు పతకాలు, ఒక రజతం రాగా.. డిస్కస్ త్రోలో యోగేశ్ కతూనియా రజతం సాధించాడు. పురుషుల ఎఫ్ 64 కేటగిరిలో సుమిత్ అంటిల్ జావెలిన్‌ను 71.37 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తానే సృష్టించిన ఛాంపియన్‌షిప్ రికార్డ్(2023లో 70.83 మీటర్లు)ను తుడిచిపెట్టాడు. ఈ టోర్నీలో పసిడి హ్యాట్రిక్ కూడా కొట్టాడు. 2023, 24 పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ అతను స్వర్ణం సాధించాడు.సుమిత్ అంటిల్ ముందుగా రెజ్లర్ కావాలనుకున్నాడు. కానీ 17 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతను నడుపుతున్న బైక్.. ట్రక్‌ను ఢీకొనడంతో ఎడమ కాలిని తీసేయాల్సి వచ్చింది. దాంతో రెజ్లర్ కావాలనే కల చెదిరింది. కానీ క్రీడలపై ఉన్న మక్కువ పోలేదు. 2017లో పారా అథ్లెట్‌గా కెరీర్ ప్రారంభించాడు. జావెలిన్ త్రోలో పట్టు సాధించి ఈ క్రీడల్లో దూసుకెళ్తున్నాడు.పురుషుల ఎఫ్ 44 జావెలిన్ త్రోలో సందీప్ సంజయ్ సర్గార్ స్వర్ణం.. సందీప్ సిల్వర్ మెడల్‌తో మెరిసారు. సంజయ్ 62.82 మీటర్ల త్రో వేయగా.. సందీప్ 62.67 మీటర్లు జావెలిన్ విసిరాడు. ఎడినిల్‌సన్(బ్రెజిల్) బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు.

మహారాష్ట్రకు చెందిన సందీప్ సంజయ్ నేపథ్యం భిన్నమైనది. నాలుగేళ్ల వయసులోనే ఒక ప్రమాదంలో అతడి కాలికి తీవ్ర గాయమైంది. ఆటపై ఆసక్తితో అతను పారా జావెలిన్‌వైపు అడుగేసాడు. ఆర్థికంగా అవరోధాలు ఎదురైనా.. సాధన మానలేదు. ఒకవైపు పుణెలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూనే శిక్షణ సాగించిన అతడు.. తొందరగానే ఆటపై పట్టు సంపాదించాడు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. 2022లో ప్రపంచ పారా గ్రాండ్‌ప్రిలో పసిడి నెగ్గాడు. 2024 షార్జాలో జరిగిన ప్రపంచ పారా గ్రాండ్ ప్రిలోనూ స్వర్ణంతో మెరిశాడు. ఇప్పుడు ప్రపంచ అథ్లెటిక్స్‌లో తొలిసారి బరిలో దిగి పసిడితో సత్తా చాటాడు.




# మన శంకరవరప్రసాద్ గారు

## శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.

# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు

## నటి దీపికా పడుకొణె సమాధానం



గత కొన్ని రోజులుగా దీపికా పదుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శు భాకాంక్షల పోస్టులు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్సే తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు విమర్శలను ఎదుర్కోగల శక్తినిచ్చాయి. ఈ నివేదిక నాలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని తెలిపారు.

# తేరే ఇష్క్ మే టీజర్ విడుదల

బాలీవుడ్‌లో 'రాన్‌జానా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్‌తో హీరో ధనుష్ మరోసారి చేతులు కలిపారు. ఈ జంట కొత్త సినిమా 'తేరే ఇష్క్ మే' పేరుతో నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తమిళ భాషలో కూడా ఒకేసారి రిలీజ్ కానుంది. ఈ చిత్రంలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కృతి సనన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో ధనుష్ పాత్రలోని భావోద్వేగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రేమలో మోసపోయిన వ్యక్తి ఆవేదనను ఆయన శైలిలో చూపించగా.. 'నా తండ్రి అంత్యక్రియలకు బనారస్ వెళ్లాను.. నీ కొత్త జీవితం కోసం పవిత్ర గంగాజలం తెచ్చాను. కనీసం నీ పాత పాపాలు కడుక్కో' అని కృతితో చెప్పే డైలాగ్ టీజర్‌కు హైలైట్‌గా నిలిచింది. హిమాన్షు శర్మ, నీరజ్ యాదవ్ కథ రాసిన ఈ సినిమాను ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నారు. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**